క్లుప్తంగా

వేడుకగా సామూహిక వ్రత పూజలు



సామూహిక వ్రత పూజలలో పాల్గొన్న భక్తులు, నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: శ్రీవారి సేవకులు అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మాఘ మాసం పౌర్ణమిని పురస్కరించుకొని కొత్తవీధి శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం శ్రీసత్యనారాయణస్వామి ఉచిత సామూహిక వ్రత పూజలు వేడుకగా నిర్వహించారు. ఆలయ పాలక మండలి అధ్యక్షుడు పామిడి సత్యనారాయణ, కార్యదర్శి దిండుకుర్తి నరసింహులు, శ్రీధర్, మహేష్, వెంకటేష్ గుప్తా, సుకుమార్, శిరీష, నామా రాజేష్, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, శ్రీవారి సేవకులు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకపిలేశ్వరస్వామి బుక్‌లెట్ ఆవిష్కరణ



బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి శ్రీకపిలేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో దేవేందర్‌బాబు ఆవిష్కరించారు. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 29 నుంచి మార్చి 10వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్న నేపథ్యంలో కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.

బ్యాంకు మేనేజర్‌కు రిమాండ్

తిరుపతి లీగల్: చెక్ బౌన్స్ కేసులో నిందితుడిగా అభియోగాలు ఎదుర్కొంటున్న శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌గా ఉన్న బీవీ రమణమూర్తికి మూడు రోజులపాటు రిమాండ్ విధిస్తూ తిరుపతి ఆరో అదనపు జూనియర్ జడ్జి కోర్టు ఇన్‌చార్జ్ జడ్జి స్థానిక ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సరిత శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాది తరపు న్యాయవాది విజయశేఖర్ పిళ్లై తెలిపిన వివరాల మేరకు... రేణిగుంట బిస్మిల్లా నగర్‌కు చెందిన పి.శివకేశవ ప్రసాద్ వద్ద రమణమూర్తి 2019 నవంబర్ 25వ తేదీన రూ.3 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. దానికి గాను అతను ఓ చెక్కును శివకేశవ ప్రసాద్‌కు ఇచ్చాడు. ఆ చెక్కు బౌన్స్ కావడంతో అతను రమణమూర్తిపై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేశాడు. కేసు విచారణ దశలో రమణమూర్తి కోర్టుకు హాజరు కాకపోవడంతో న్యాయమూర్తి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. కోర్టు కమిషనర్ ద్వారా రమణమూర్తిని అదుపులోకి తీసుకొని శనివారం న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. దీంతో న్యాయమూర్తి అతనికి రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. రమణమూర్తిపై పలు కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు న్యాయవాది తెలిపారు.

ఘనంగా కుమారధార తీర్థ ముక్కోటి



తిరుమల: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయానికి వాయువ్యదిశలో వెలసివున్న శ్రీకుమారధార తీర్థ ముక్కోటి శనివారం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మాఘ మాసంలో పౌర్ణమి నాడు కుమారధార తీర్థ ముక్కోటిని నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే కుమారధార తీర్థాన్ని దర్శించి, స్నానమాచరిండాన్ని భక్తులు ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ సందర్భంగా భక్తులు కొండ మార్గాల్లో సౌకర్యవంతంగా నడిచేందుకు వీలుగా ఇంజినీరింగ్, అటవీ విభాగాల అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో పాపవినాశనం డ్యామ్ వద్ద ఉదయం 6 గంటల నుండి భక్తులకు పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పాలు, తాగునీరు అందించారు. శ్రీవారి సేవకుల సాయంతో భక్తులకు వీటిని అందజేశారు. తీర్థం వద్ద ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి అవసరమైనవారికి మందులు అందించారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన ధ్వజారోహణంతో ప్రారంభమై మార్చి 8వ తేదీన ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ఇతర విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.

పుట్టిన రోజున..

పులకించిన తిరుపతి

మన తిరుపతికి 894వ పుట్టిన రోజు సంబరాలు శనివారం అంబరాన్ని అంటాయి. పుర ప్రజలంతా ఏకమై తమను అక్కున చేర్చుకున్న ఆధ్యాత్మిక నగరి జన్మదిన వేడుకల్లో మేము సైతం అంటూ పాలు పంచుకున్నారు. శ్రీగోవిందరాజస్వామి చతుర్మాడ వీధుల్లో నిర్వహించిన శోభాయాత్రతో తిరునగరి పులకించిపోయింది. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో వరుసగా మూడో ఏడాది ఆవిర్భావ వేడుకను వైభవంగా నిర్వహించారు. - తిరుపతి కల్చరల్



కళాకారుల ప్రదర్శన



గోవిందరాజస్వామి ఆలయ మాడవీధుల్లో టీటీడీ చైర్మన్, ఈవోలకు దిష్టి తీస్తున్న భక్తులు




మాడ వీధుల్లో శ్రీవేంకటేశ్వర స్వామివారి వేషధారణల్లో కళాకారులు



శోభాయాత్ర ముందు కోలాటాలు ఆడుతున్న కళాకారులు

యువత భవిష్యత్తుకు బంగారు బాటలు





మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి, యువతతో మమేకమైన భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: యువత ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానని డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి యువతకు హామీ ఇచ్చారు. తిరుపతిలోని డీపీఆర్ కల్యాణమండపంలో శనివారం పార్టీ యూత్ నాయకుడు రాంకీ ఆధ్వర్యంలో యువతతో భూమన అభినయ్‌రెడ్డి సమావేశమయ్యారు. యువనాయకుడిగా తిరుపతిలో యువత కోసం చేస్తున్న ఆలోచనలు, అభివృద్ధితో రాష్ట్రంలోని యువనాయకులకు మీరు ఆదర్శమన్నా అంటూ అభినయ్‌రెడ్డికి కేరింతలతో అభినందనలు తెలిపారు. అతి చిన్న వయసులోనే ఇంతలా అభివృద్ధి చేసే ధైర్యం ఎలా వచ్చిందని యువత ప్రశ్నించారు. అభివృద్ధి చేయాలన్న తపన, నమ్మకంతో గత 40ఏళ్లల్లో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా అభివృద్ధి చేసి చూపానని యువతకు సమాధానం ఇచ్చారు. అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి శెట్టిపల్లి భూములలో ఐటీ హబ్ తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కేతం జయచంద్రారెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రాయల్, దొడ్డారెడ్డి మురళీరెడ్డి, చిమట రమేష్, అనీల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, యశోద పాల్గొన్నారు.

వడ్డెర ఆత్మీయులకు అండగా ఉంటా..

తిరుపతి కల్చరల్: వడ్డెర ఆత్మీయులకు అండగా నిలిచి రానున్న రోజుల్లో వారికి రాజకీయ నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తిరుపతి నియోజకవర్గ సమన్వయ కర్త, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. శ్రీబాలాజీ వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వడ్డెరల ఆత్మీయ సమ్మేళనానికి భూమన అభినయ్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో సంక్షేమ పాలన నిర్విరామంగా కొనసాగుతోందని, అనేక పథకాలతో మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారన్నారు.



వడ్డెర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అభినయ్‌రెడ్డి

వడ్డెర కుల పెద్దపెద్ద ఒబ్బన విగ్రహం ప్రతిష్ఠించే బాధ్యత తీసుకుంటానని, కమ్యూనిటీ భవనం కూడా నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. వడ్డెర సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అసోసియేషన్ ప్రధాన సలహాదారుడు విడ్డగొట్టి రమణ మాట్లాడుతూ భూమన అభినయ్‌రెడ్డి అండగా నిలబడి, వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎం.శేఖర్, ఎం చంద్రయ్య, బండి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వేడుకగా మహా చండీహోమం



పూర్ణాహుతి చేపడుతున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు

తిరుపతి కల్చరల్: మాఘమాసం పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో శనివారం మహా చండీహోమం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో అర్చకుల మంత్రోచ్ఛారణల నడుమ మహా చండీహోమం చేపట్టారు. ఉదయం 8.30 నుంచి ఆరంభమైన హోమం 11.45 గంటలకు చేపట్టిన పూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి హాజరై ముందుగా అమ్మవారిని దర్శించుకొని తర్వాత మహా చండీహోమంలో పూర్ణాహుతి చేపట్టారు. ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఈవో కె.మమత, టి.వెంకటేశ్వరరావు, పి.ధనశేఖర్, ఎస్.భారతి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయండి

తిరుపతి అర్బన్: స్మార్ట్ సిటీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ చైర్మన్ జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 33వ సమావేశం మెటర్నటీ హాస్పిటల్ సమీపంలోని మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించగా తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో కలెక్టర్, తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీశ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పురోగతిలోని 25 పనులు, శ్రీనివాస సేతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ మలికా గర్గ్, తుడా వీసీ వెంకట నారాయణ, ఏపీయూఎఫ్ఐటీసీ మేనేజింగ్ డైరెక్టర్ బి.హరిత, భారత ప్రభుత్వం నుంచి నామినేట్ చేయబడిన డైరెక్టర్ రవిచంద్ర, సెక్రటరీ ఇంజినీర్ ఇన్ చీఫ్ డాక్టర్ రమాశ్రీ, డాక్టర్ బి.రామచంద్రారెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ వీఆర్ చంద్ర మౌళి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి.లక్ష్మీశ

9న ముస్లింల బహిరంగ సభ



జిల్లా మైనారిటీ నేతలతో చర్చిస్తున్న షఫీ సయ్యద్ అహ్మద్ ఖాద్రి

తిరుపతి కల్చరల్: తిరుపతిలో మార్చి 9వ తేదీన నిర్వహించే ముస్లింల బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర మైనారిటీ నేత షఫీ సయ్యద్ అహ్మద్ ఖాద్రి పిలుపు నిచ్చారు. షాదీమహల్‌లో శనివారం సాయంత్రం ఆయన ముస్లిం మైనారిటీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ నిర్వహణపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ముస్లింలకు అందిస్తున్న విద్య, వైద్య, రాజకీయపరంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ముస్లింల బహిరంగ సభలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలో సైతం మేము సిద్ధం అంటూ మైనారిటీలను సన్నద్ధం చేసేందుకు సభ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ యజ్దానిబాషా, జిల్లా అధ్యక్షుడు రసూల్, మైనారిటీ సెల్ కో–ఆప్షన్ సభ్యుడు ఇమామ్ సాహెబ్, మైనారిటీ నేతలు ఫరీద్‌ఖాన్, గఫూర్, మహ్మద్ బాషా, ఇనయతుల్లా, హమీన్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

72 అమృత్ స్టేషన్లలో ఆధునికీకరణ పనులు



పాకాల రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు

తిరుపతి(అలిపిరి): రాష్ట్రంలోని 72 రైల్వే స్టేషన్లను 'అమృత్ భారత్' కింద ఎంపిక చేసి, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులు చేపడుతున్నారు. గుంతకల్ డివిజన్ పరిధిలో 'అమృత్ భారత్' స్టేషన్ పథకం కింద 15 స్టేషన్లను ఎంపిక చేశారు. అలాగే 24 రోడ్డు అండర్ బ్రిడ్జి(ఆర్‌యూబీ) పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు సంబంధించి శంకుస్థాపనలను ఈనెల 26న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో లింక్‌తో ప్రారంభించనున్నట్లు తిరుపతి రైల్వేస్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. అమృత్ భారత్ కింద తిరుపతి జిల్లాలోని పాకాల రైల్వే స్టేషన్‌లో రూ.9.15 కోట్లతో ఆధునికీకరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇక్కడ వీఐపీ లాంజ్, ఫస్ట్ క్లాస్ వెయిటింగ్ హాల్, బుకింగ్ ఆఫీస్, రెండు స్టాల్స్ నిర్మాణంతోపాటు ప్రయాణికుల సౌకర్యార్థం వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే చిత్తూరు రైల్వే స్టేషన్‌లోనూ ఆధునికీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. తిరుపతిలోని ఎస్వీ వ్యవసాయ యూనివర్సిటీ సమీపంలో ఎల్‌సీ 100 రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు రూ.4 కోట్లతో పూర్తయ్యాయని.. పెనుమూరు–చిత్తూరు సమీపంలోని ఎల్‌సీ 19 రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు రూ.4 కోట్లతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులను ప్రధాన మంత్రి 26న ప్రారంభించనున్నారు.

వైభవంగా పున్నమి గరుడ సేవ



గరుడ వాహనంపై మలయప్ప స్వామి

తిరుమల: తిరుమలలో శనివారం పౌర్ణమిని పురస్కరించుకొని గరుడసేవ వైభవంగా నిర్వహించారు. ప్రతి నెలా పౌర్ణమినాడు మలయప్ప స్వామి వారు గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులను కటాక్షించడం ఆనవాయితీ. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. తిరుమాడ వీధుల్లో విహరిస్తున్న మలయప్ప స్వామివారికి భక్తులు కర్పూర నీరాజనాలు పలికారు. గరుడ వాహనంపై విహరిస్తున్న మలయప్ప స్వామివారిని దర్శనంతో సప్తగిరులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వీసీ, అధ్యాపకులు

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీలో ఈ నెల 26 నుంచి 2వ తేదీ వరకు జరిగే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్లను వీసీ డి.భారతి ఆవిష్కరించారు. వర్సిటీ డీఎస్‌టీ సెంటర్‌లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.రజిని, డీఎస్‌టీ సెంటర్ కోఆర్డినేటర్ ఎస్.జ్యోతి, భార్గవి, కె.ఉషారాణి, ఆర్.ఉష, జె.సూర్యకుమార్ పాల్గొన్నారు.

సనాతన ధర్మ రక్షణ సంస్థలకు టీటీడీ చేదోడు

టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: సనాతన భారతీయ ధర్మ పరిరక్షణకు కృషిచేస్తున్న సంస్థలకు టీటీడీ చేదోడుగా ఉంటుందని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో శనివారం నూతనంగా నిర్మించిన సాధు నివాస భవన ప్రారంభోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ నూతన భవనం ప్రారంభోత్సవానికి అతిథిగా బేలూరు మఠం ఉపాధ్యక్షుడు స్వామి గౌతమానంద మహారాజ్ విచ్చేశారు. వీరికి ఆశ్రమ కార్యదర్శి స్వామి సుకృతానంద, స్వామి సత్యేశానంద, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం నూతన భవనాన్ని స్వామి గౌతమానంద మహారాజ్ ప్రారంభించారు. టీటీడీ చైర్మన్ భూమన మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాల్లో టీటీడీ భాగస్వామ్యం వహిస్తుందన్నారు. ఈ రోజు 894 ఏళ్ల క్రితం ఈ ప్రాంతానికి జగద్గురు శ్రీరామానుజాచార్యులు శంకుస్థాపన చేసిన తిరుపతి నగర పుట్టిన రోజు వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించామని తెలిపారు. పరమహంస జీవితమంతా ఆధ్యాత్మిక చింతనతోనే గడిచిందన్నారు. భారతీయ సమాజాన్ని మార్చగలిగే శక్తి కలిగిన పవిత్రమూర్తి రామకృష్ణ పరమహంస అని తెలిపారు. ఆధ్యాత్మిక హిత కార్యక్రమాల వ్యాప్తికి మిషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. రామకృష్ణ మిషన్ ఆశ్రమ ఉపాధ్యక్షుడు స్వామి గౌతమానందజీ ఆశీస్సులు పొందారు.



సాధునివాస భవనాన్ని ప్రారంభిస్తున్న బేలూరు మఠం ఉపాధ్యక్షుడు స్వామి గౌతమానంద, ఆశ్రమ స్వామీజీలు



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

క్లుప్తంగా

కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన



వాహన మండపాన్ని పరిశీలిస్తున్న జేఈఓ వీరబ్రహ్మం

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన ధ్వజారోహణంతో ప్రారంభమై మార్చి 8వ తేదీన ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పుష్పాలంకరణలు, ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ముందస్తుగా క్యూలైన్లు, చలువపందిళ్లు, అన్ని కూడళ్లలో ఫ్లెక్సీ బోర్డులు, విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో వివిధ దేవతామూర్తుల కటౌట్లు, దేదీప్యమానంగా విద్యుద్దీపాలంకరణలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ఇతర విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆలయ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఆలయ ప్రత్యేకాధికారి, సీపీఆర్వో రవికి సూచించారు. జేఈవో వెంట ఎస్ఈ(ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, రవాణా విభాగం జీఎం శేషారెడ్డి, ఈఈలు మనోహర్, ప్రసాద్, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, గార్డెన్ విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, అదనపు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సునీల్‌కుమార్, ఏఈఓ గోపీనాథ్, ఏవీఎస్ఓ సతీష్ తదితరులు ఉన్నారు.

పీవీపురంలో పల్లెబాట



అవ్వతో ముచ్చటిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని పీవీపురం పంచాయతీ రామిరెడ్డిపురం, గంగమాంబపురం, పీవీపురం, బలిజపల్లి దళితవాడల్లో శనివారం తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి, నల్లందుల సుధాకర్‌రెడ్డి పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను లబ్ధిదారులకు అందించారు. వారికి ప్రతి గడపలోనూ మహిళలు మంగళహారతులు పట్టారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, ఎంపీటీసీ మునీంద్ర యాదవ్, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, చిట్టిబాబు నాయుడు, సర్పంచి టెండుల్కర్, వైఎస్ఆర్ సీపీ నాయకులు శేషాద్రిరెడ్డి, యశ్వంత్, భాస్కర్ రాయల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళలను మహారాణులను చేసింది జగనన్నే...



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి మంజుల

భాకరాపేట: మహిళలను మహారాణులను చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని చెవిరెడ్డి మంజుల అన్నారు. శనివారం ఎర్రావారిపాళెం మండలం ఉదయమాణిక్యం పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో గ్రామాల అభివృద్ధికి తుడా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మహిళలు తమ కుటుంబాలకు అవసరమైన డబ్బు కోసం అధిక వడ్డీలకు తెచ్చుకోకుండా సంఘాల ద్వారానే ఆర్థిక అభివృద్ధిని సాధించారన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊటుకూరి రెడ్డెమ్మ, సర్పంచ్ లక్ష్మీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీపీ శివలక్ష్మీ, ప్రతాప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, హేమంత్‌కిశోర్‌రెడ్డి, శివరంజన్‌రెడ్డి, మునికృష్ణయ్య, హరినాథ్‌రెడ్డి, కృష్ణమూర్తి, రెడ్డెప్ప, గంగిరెడ్డి, బాలకృష్ణ, నాగరాజ, సుధీర్, వి.హరినాథ్‌రెడ్డి, పెద్దరెడ్డి, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పున్నమి గరుడ సేవ

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామివారు గరుడ వాహనంపై ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపీనాథ్, సూపరింటెండెంట్ తేనేపల్లి వెంకటస్వామి పాల్గొన్నారు.

పల్లెపల్లెలో ఆత్మీయ స్వాగతం



గడపగడపకు మహా పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- అభివృద్ధికి పెద్ద పీట

పాకాల: మండలంలో నిర్వహిస్తున్న గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణికి పల్లెపల్లెలో నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. శనివారం మండలంలోని మద్దినాయనపల్లి, దళితవాడ, పాతఒడ్డిపల్లి, కొత్తఒడ్డిపల్లి, నాగాపురం, కోనేబాయనిఇండ్లు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ అభిమాన నాయకుడి సతీమణి తమ గ్రామానికి విచ్చేసిన ఆనందంతో స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున గజమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలతో హారతులు పట్టి స్వాగతించారు. స్థానిక గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతీ ఇంటికి తిరిగి తమ గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటికీ అందిన సంక్షేమాన్ని తెలిపే బుక్‌లెట్‌ని అందజేశారు.



రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

ప్రజా సేవే ధ్యేయంగా...

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరేలా పథకాలను ప్రవేశ పెట్టి అర్హతే ప్రామాణికంగా అర్హులైన వారికి పథకాలను అందజేసిందని వివరించారు. నవరత్నాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చారని తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టారని, ముఖ్యంగా తాగునీటి సమస్యలు, సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం, శ్మశానాల్లో కర్మక్రియల భవనాల నిర్మాణం, రచ్చబండలు, ఆర్‌ఓ మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్మాణం, ప్రతీ గ్రామంలో సమావేశ మందిరాలు, యోగా ధ్యాన మందిరాలు, వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే తన నియోజకవర్గం ప్రజలు ఆపదలో ఉన్నారంటే ఒక్క నిమిషం కూడా ఆగలేరని, వెంటనే వారి బాగోగులు చూడడానికి పయనం అవుతారని పేర్కొన్నారు. కరోనా లాంటి పరిస్థితుల్లో ఇంటి ముఖం చూడలేదని, భార్యాబిడ్డలు ఉన్నారన్న సంగతి మరచిపోయి నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల బాగోగులు చూశారని తెలిపారు. తండ్రి బాటలో నడుస్తూ, తండ్రికి తగ్గ తనయుడిగా, ప్రజలకు సేవ చేసుకునేందుకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అవకాశం కల్పించాలన్నారు. వైఎస్ఆర్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఆర్.జయదేవ్‌నాయుడు, పార్టీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, ఎంపీపీ లోకనాథం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు మునీశ్వర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, రఘుపతి, సర్పంచులు గిరిరెడ్డి, బాబురెడ్డి, కళావతి, ఎంపీటీసీలు రాజేంద్రప్రసాద్, శ్యామల, ప్రకాష్‌రెడ్డి, రాయలసీమ మోహన్, ఈశ్వరయ్య, రహీం, హరికృష్ణరెడ్డి, వినాయక, లక్ష్మీసుధ, వాసు, జేసీపీ బాబు, సురేంద్రరెడ్డి, నాగరాజు, నగేష్ నాయుడు, ఇందిర, ఇమ్రాన్, మహ్మద్ పాల్గొన్నారు.

ఘనంగా కుమారధార తీర్థ ముక్కోటి

తిరుమల: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయానికి వాయువ్యదిశలో వెలసివున్న శ్రీకుమారధార తీర్థ ముక్కోటి శనివారం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మాఘ మాసంలో పౌర్ణమి నాడు కుమారధార తీర్థ ముక్కోటిని నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే కుమారధార తీర్థాన్ని దర్శించి, స్నానమాచరిందాన్ని భక్తులు ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ సందర్భంగా భక్తులు కొండ మార్గాల్లో సౌకర్యవంతంగా నడిచేందుకు వీలుగా ఇంజినీరింగ్, అటవీ విభాగాల అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో పాపవినాశనం డ్యామ్ వద్ద ఉదయం 6 గంటల నుండి భక్తులకు పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పాలు, తాగునీరు అందించారు. శ్రీవారి సేవకుల సాయంతో భక్తులకు వీటిని అందజేశారు. మార్గమధ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచారు.

పరుష సంబరాలకు రూ.50 వేలు వితరణ



రూ.50వేల నగదును విరాళంగా అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: పట్టణంలో తొలిసారిగా ఆదివారం నిర్వహించే జల్లికట్టు సంబరాలకు రూ.50 వేలు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వితరణ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చంద్రగిరి మిట్టమీద గంగ ఆలయం వద్ద జల్లికట్టు నిర్వాహకులు మొక్కల చంద్రశేఖర్‌రెడ్డికి ఆ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా హర్షిత్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మట్టా మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మస్తాన్, ఎంపీటీసీ సభ్యులు మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కొత్తపాటి కోటి, బాహార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికే పెద్ద పీట

భాకరాపేట: రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం సంక్షేమాభివృద్ధికే పెద్దపీట వేసిందని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి పేర్కొన్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా నెల్లుట్లవారిపల్లె పంచాయతీలో శనివారం గడపగడపకు వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లిన వీరికి స్థానికులు జగనన్న అందిస్తున్న సంక్షేమాన్ని, చెవిరెడ్డి కుటుంబం చేపట్టిన అభివృద్ధి, కరోనా సాయం, పండుగలకు అందిస్తున్న కానుకలను మరిచిపోము, జగనన్న ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు వస్తాయని, చెవిరెడ్డి కుటుంబం ఉంటేనే కష్టకాలల్లో అండగా ఉంటారని ఒట్టేసి చెబుతున్నాం ఫ్యాను గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన మేలును గుర్తుపెట్టుకుంటామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. తుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి గ్రామాల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వరూప, మండల పార్టీ అధ్యక్షుడు కొండారెడ్డి, సర్పంచ్ శశిప్రియ, చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి, అక్బర్, నరసింహారెడ్డి, బెల్లంకొండ రమణ, ఎంపీటీసీ అమరావతి, టిల్లుకుమార్‌రెడ్డి, హరి, భాస్కర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

మూల్యాంకనం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



నిర్మాణాత్మక మూల్యాంకనం పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఈఓ బాబ్జీ

పాకాల: విద్యార్థులకు నిర్వహిస్తున్న నిర్మాణాత్మక మూల్యాంకనం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ బాబ్జీ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని ఎస్‌పీఎస్ పాఠశాల, అగ్రహారం పాఠశాలల్లో నిర్వహిస్తున్న పరీక్షలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు పరీక్షా పేపర్లు మెయిల్, వాట్సాప్ ద్వారా హెచ్‌ఎంలకు పరీక్షా సమయానికి ఒక గంట ముందు అందుతాయని తెలిపారు. వాటిని బోర్డుపై రాసి, విద్యార్థులు రాసుకున్న తరువాత పరీక్షలు రాయించాలని తెలిపారు. పరీక్ష అనంతరం వీటిని మూల్యాంకనం చేసి మార్కులను గ్రేడింగ్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే మార్కులను ఆన్‌లైన్ చేసి, విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థుల సామర్థ్యాలను తెలపాలన్నారు. హెచ్‌ఎంలు మోహన్, జ్యోతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా అదే ఆదరణ

- తొండవాడలో రెండో రోజు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి ఘన స్వాగతం
- జగనన్న కోసం రెండు బటన్లు నొక్కండని విజ్ఞప్తి



తొండవాడ హరిజనవాడలో గ్రామస్తులకు జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: 'ఇంటింటా ఆత్మీయ పలకరింపు.. నాన్న ఎలా ఉన్నాడని.. అన్నయ్యను ఆదరిస్తామని, ప్రతి ఇంటా మీరు చేసిన మేలు ఎవ్వరూ మరచిపోరు.. చెవిరెడ్డి వంటి నాయకుడిని ఎవ్వరూ వదులుకోరు' అంటూ తొండవాడ ప్రజలు తమ ఇంటి గుమ్మం ముందుకు వచ్చిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిపై ఆత్మీయతను చూపించారు. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెన్నంటి ఉండి ఆదరిస్తామని హర్షిత్‌రెడ్డికి భరోసా కల్పించారు. మండల పరిధిలోని తొండవాడ గ్రామ పంచాయతీ అంబేడ్కర్ కాలనీ, జగ్జీవన్‌రావు కాలనీ, కట్టమీద ఇండ్లు, ఇందిరమ్మ కాలనీ, కట్టమీద ఇండ్లు, అగ్రహారం, విష్ణునగర్ ప్రాంతాల్లో సర్పంచ్ మల్లం దీపికరెడ్డితో కలసి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలను ఆయన వివరించారు. ఒక ఇంట అమ్మ ఒడి వస్తే, మరో ఇంట రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, ప్రతి ఇంటా ఆసరా, చేదోడు తదితర కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆదరించాయని ప్రజలకు ఆయనకు తెలిపారు. ఈ పథకాలతో తాము ఆర్థికంగా బలపడ్డామని మహిళలు తెలిపారు. మా మద్దతు చెవిరెడ్డి కుటుంబానికే అంటూ హర్షిత్‌రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 125 సార్లు బటన్ నొక్కి రకరకాల సంక్షేమ పథకాల ద్వారా కోట్ల రూపాయలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేశారని తెలిపారు. అలాంటి ముఖ్యమంత్రి కోసం రానున్న ఎన్నికల్లో రెండు సార్లు బటన్ నొక్కి ఆదరించాలని కోరారు. ఎన్నికలప్పుడే కాకుండా ఎన్నికల తరువాత కూడా తమ కుటుంబం ప్రజలతోనే ఉందని, ఇప్పుడు ఎవరెవరో వచ్చి 50 రోజుల్లో గెలిచేస్తాం, ఏదేదో చేసేస్తాం అంటూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారన్నారు. అందరూ ఒక్కసారి ఆలోచించాలని, కోవిడ్ సమయంలో వీరంతా ఎక్కడున్నారని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రశ్నించారు. తొండవాడ సమీపంలోని ఆనందయ్య మందును తయారుచేసి నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచామని, ఎంతోమంది ప్రాణాలను కాపాడమని ఆయన వెల్లడించారు. కష్టమొచ్చినా.. వండగొచ్చినా.. సంతోషమైన.. దుఃఖమైనా... చంద్రగిరి ప్రజలకు అండగా ఉండేది ఒక చెవిరెడ్డి కుటుంబమేనని ఆయన స్పష్టం చేశారు.

220 మందికి ఇంటిపట్టాలు

ఒక్క తొండవాడ పంచాయతీలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం 220 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేసిందని యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వెల్లడించారు. ప్రతి గ్రామంలో పది మందికో, 20 మందికో ఇంటి స్థలాలు ఇస్తారని, కానీ తొండవాడలో మాత్రం ఏ ఒక్క లబ్ధిదారుడు మిగిలిపోకూడదనే ఉద్దేశంతో అర్హులైన 220 మందికి ఇంటి స్థలాలు మంజూరు చేసి జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు చేసుకున్నారన్నారు. అలాంటి జగనన్న ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆదరించాలని, మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మస్తాన్, వైస్ ఎంపీపీ నిరంజన్, సర్పంచ్ మల్లం దీపికరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వరలక్ష్మీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేష్ బాబు, ఉప సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, మోహన్, శంకరయ్య, పరశురాముడు, కుమార్ ఆచారి, శివ ఆచారి, నిఖిలేష్ కుమార్ రెడ్డి, మునిసుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణస్వామిరెడ్డికి నివాళి



మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల: దామలచెరువు పంచాయతీ కొత్తూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం మృతి చెందిన నారాయణస్వామిరెడ్డి(95)కి తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నివాళులర్పించారు. శనివారం కొత్తూరు గ్రామానికి చేరుకున్న మోహిత్‌రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకుడు ముకుందరెడ్డి తాత నారాయణస్వామిరెడ్డి మృతికి సంతాపం తెలిపారు. ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, అన్ని సమయాల్లో పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, రహీం, రఘుపతి, హరిప్రసాద్‌రెడ్డి, వినాయక, ఇమ్రాన్, ఖాజామస్తాన్, రమణారెడ్డి, రమేష్‌రెడ్డి, లోకేష్, మహ్మద్, కిరణ్‌కుమార్‌రెడ్డి, హిమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.